తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

పేజీలు : 08 | శనివారం

21 డిసెంబర్ 2024

Follow :




## చేతిరాతపై విద్యార్థులకు మెలుకువలు



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 20 (జనం సాక్షి ) :** అందమైన చేతిరాతపై విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని తేర్పోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బి.యం. ఫౌండేషన్ ఆధ్వర్యంలో యం భుజంగం యస్ ఎ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు కే. మురళీధర్, కాలిగ్రఫీ ఇన్స్ట్రక్టర్ చే అందమైన చేతివ్రాతను రాయడంలో మెళకువలను నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థుల చేతిరాత కీలకమన్నారు. చేతిరాత రాయడంలో విద్యార్థులకు మెలుకువలు నేర్పించడం జరిగిందన్నారు. అనంతరం మురళీధరకు పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనశ్రీ ఉపాధ్యాయులు భుజంగం , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సరీ నిర్వహణ పనులను ద వేగవంతం చేయాలి : ఎంపీడీవో షరీఫ్



**రాయికోడు డిసెంబర్ 20 (జనం సాక్షి)** ఉపాధి హామీ పథకంలో నిర్వహించ నున్న నర్సరీ నిర్వహణ పనులను వేగవంతం చేయాలని రాయికోడు ఎంపీడీవో ఎంఎ షరీఫ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని జంబిగి కె తదితర గ్రామాలలో చేపట్టనున్న నర్సరీ పనులతో పాటు ఇతర పనులను ఆయన ఏపీఓ రమేష్ టిఏ వరప్రసాద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం జంబిగి గ్రామపంచాయతీ కార్యాలయం లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి సునీల్ సింగ్, పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీలలో వెంటనే సైడ్ క్లియర్ చేసి అందుకు సంబంధించిన మట్టిని సకాలంలో తీసుకురావాలని సూచించారు ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లు తదితర పథకాలు వెంటనే చేపట్టాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునీల్ సింగ్ క్షేత్ర సహాయకుడు అరుణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే ? శాసనసభ సమావేశాలలో చర్చ పెట్టాలి

**ఫార్ములా ఈ రేస్ ను కేటీఆర్ తీసుకొచ్చారని కుట్రపూరితంగా దాన్ని రద్దు చేశారు**

**మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** ఫార్ములా ఈ రేస్ లో ప్రపంచ దేశాలు పోటీపడ్డ కేటీఆర్ తనకున్న చాకచక్యంతో ఫార్ములా ఈ రేసును హైదరాబాద్ కు తీసుకొచ్చి హైదరాబాద్ ఇమేజ్ పెంచారనీ మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ అక్రమ కేసు నమోదు నిరసిస్తూ మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగకున్న కేటీఆర్ ను అక్రమ అరెస్టు చేయాలని ప్రభుత్వం చూస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2023 ఫిబ్రవరిలో మొదటిసారి ఫార్ములా ఈ రేసును హైదరాబాదులో నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి 700 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. అలాగే హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ వాహనాల సంస్థలు కూడా వచ్చాయన్నారు.గ్రీన్ కో సంస్థ మరియు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు ఫార్ములా ఈ రేస్ కోసం గత ప్రభుత్వం సహకరించిందన్నారు. స్వయం ప్రతిపత్తి గల హెచ్ఎండిఏ ద్వారా గ్రీన్ కో సంస్థ వారికి బ్యాంకు ద్వారా డబ్బులు కేటాయించడం జరిగిందని ఒక్క పైసా కూడా పక్కదారి పట్టలేదన్నారు. ఫార్ములా ఈ రేస్ వల్ల ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేసే సంస్థలు హైదరాబాద్ నగరానికి రావడం వల్ల పెట్టుబడులు పెరిగి లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. పర్యావరణాన్ని కూడా పరిరక్షించడం జరిగిందన్నారు. వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చిన ఫార్ములా ఈ రేసును కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట ఆమోదం తెలిపిన తర్వాత దాన్ని రద్దు చేశారన్నారు. ఎలాంటి అన్యాయానికి అవినీతికి తావు లేకుండా ఫార్ములా ఈ రైస్ వల్ల రాష్ట్ర ప్రతిష్ట పెంచడం జరిగిందని అన్నారు.అధికార పార్టీకి ధైర్యం ఉంటే నిండు అసెంబ్లీ సాక్షిగా ఫార్ములా ఈ రేస్ పై చర్చ పెట్టాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ రేస్ కేటీఆర్ తీసుకొచ్చారని కుట్రపూరితంగా దాన్ని రద్దు చేశారని ఆరోపించారు.. కెసిఆర్ గారి చరిత్రను రాష్ట్ర చరిత్రను రూపుమాపాలన తరహాలో రేవంత్ రెడ్డి పరిపాలనకొనసాగుతుందన్నారు. రాష్ట్రానికి హైడ్రా తీసుకొచ్చి నిరుపేదల ఇండ్లు కూల్చి హైదరాబాద్ నగరానికి పెట్టుబడుల రాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. లగచర్ల ఘటనలో నిరుపేదలైన రైతులకు బేడీలు వేసింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.మంత్రులంతా దావోస్ పోయినప్పుడు హైదరాబాద్ ఇమేజ్ ని పెంచుతామని చెప్పి ఇప్పుడు ఫార్ములా ఈ రేసును రద్దు చేయడంలో హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడటమే అన్నారు. ఆదానీతో ఉన్న ఫ్రెండ్షిప్ ని దారి మళ్ళించడం కోసం జరిగిన కుట్ర అన్నారు.. ఫార్ములా ఈ రేస్ కు బ్యాంకు ద్వారా జరిగిన లావా దేవీలకు ఏసీబీ అప్ప చెప్పడం ఏంటి అని ఆమె ప్రశ్నించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల.ఆంజనేయులు, కో కన్వీనర్ లు.లింగ రెడ్డి, కృష్ణ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ లు కొట్టాల. విశ్వం, వంజరి.జయరాజు, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, నాయకులు మోచి. కిషన్, లక్ష్మీనారాయణ, సుఫీ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చర్యలు

**సిఎస్‌కె వెంచర్‌లో డిఎల్‌టిఎఫ్ ఆధ్వర్యంలో టాస్కోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు**

**పలు కంపెనీలకు అక్రమంగా మట్టి తరలించడంపై ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు సీరియస్**

**సంబంధిత కంపెనీలకు జరిమానాలు విధిస్తాం : బాలనగర్ తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి**



**బాలానగర్ డిసెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా మట్టిని తరలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాలనగర్ తాసిల్దార్ శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు స్పష్టం చేశారు. బాలానగర్ మండలం మోతిఘనపూర్ గ్రామ శివారులో ఉన్న సి ఎస్ కె ఇండస్ట్రియల్ ఏరియాలో గ్రామ గుట్ట నుండి, గౌతాపూర్, పెద్దయపల్లి తదితర గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పలువురు మట్టి వ్యాపారులు నిర్మాణ కంపెనీలకు యదేచ్ఛగా మట్టిని తరలించడంపై అధికారులు స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సంబంధిత అధికారులపై, వ్యాపారులపై సీరియస్ అయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. కలెక్టర్ సైతం శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టాస్కోర్స్ బృందాన్ని తనిఖీ చేయమని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. సీఎస్‌కె ఇండస్ట్రియల్‌లో నిర్మాణంలో ఉన్న పలు కంపెనీలకు నెలకు పైగా రోజుల నుండి కొందరు మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా, వే బిల్లులు, ప్రభుత్వ రాయల్టీలు చెల్లించకుండానే నిబంధనలు బేఖాతరు చేస్తూన్నారన్న విమర్శలు ప్రధానంగా వినిపించాయి. పలు దినపత్రికలో వరుసగా వస్తున్న కథనాలు రావడంతో ఎమ్మెల్యే చాలా సీరియస్ అయ్యారని తెలిసింది. మట్టి వ్యాపారంలో ఎంత పెద్ద నాయకులు ఉన్నా సరే అధికారులు లీగల్ గా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాలనగర్ మండలంలో మట్టి వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు పాటించలేదనే సమాచారం తమకు అందినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీలు చేయడం జరిగిందని, ఉన్నతాధికారులకు రిపోర్ట్ సబ్మిట్ చేశాక నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తనిఖీలు చేసిన వారిలో జిల్లా టాస్కోర్స్ సిబ్బంది శ్రీహరి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, మైనింగ్ అధికారులు, సర్వేయర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పాడిరైతులు మేలు జాతి పశువులను పెంచుకోవాలి

**హెరిటేజ్ ఫుడ్ లిమిటెడ్ అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ**



**బాలానగర్ డిసెంబర్ 20 (జనం సాక్షి ) :** పాడిరైతులు మేలు జాతి పశువులను పెంచుకొవాలని హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, రీజినల్ హెడ్ నర్సింగ్ రావ్ లు రైతులకు సూచించారు. శుక్రవారం హెరిటేజ్ డైరీ అధ్వర్యంలో గంగధర్పల్లి గ్రామంలో పాడి రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు లో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు పాడిరైతులనుద్దేశించి మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకొని మెలు జాతి పాడి సంపదను పెంపొందించుకొవాలని తెలిపారు. పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచించారు. అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని, హెరిటేజ్ ద్వరా పాడి రైతులకు పశువుల దాణా, క్యాల్షియం, మినరల్ మీక్షర్, నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల అరొగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వార ఉచిత సూచనలు సలహాలు పొందవచ్చని అన్నారు. అందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఆయన అందించారు. రైతులు తమ తమ అవులకి ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పవన్ కుమార్, హెరిటేజ్ డైరీ మేనేజర్ సందీప్ రెడ్డి, సూపర్ వైజర్ రాజమహేందర్ రెడ్డి, పాల సేకరణ ప్రతినిధి మల్లేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

# అమిత్‌షాకి సావు డప్పు





**చిలప్‌చేడ్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండలంలోని చిట్కుల్ గ్రామంలో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్‌షా అంబేత్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దళిత, బహుజన సంఘాలు భగ్గుమన్నాయి. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అమితాషాకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సావు డప్పు మోగించారు. నాయ కులు శ్రీనివాస్ భూమయ్య బాల్ రాజ్ మాట్లాడుతు, మహెూన్న తమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబే ద్కర్ దళిత జాతికీ ఈదేశానికి దేవుడే అని చీకటి బ్రతుకులలో వెలుగులు నింపింది అంబేద్కర్ అని ఓటు హక్కు కల్పించింది అంబేత్కర్ ఈ దేశ సుపరిపాలనకు ముఖ చిత్రం అంబేద్కర్ అని అలాంటి మహెూన్న వ్యక్తి అంబేద్కర్ అని తెలియజేశారు. ఆయనను రాజ్యాంగాని కించపరిస్తే దేశంలో అమితాషాకి దిక్కు ఉండదని రాజ్యాంగాని సంరక్షించే పనిలో దళిత జాతి వెనక్కి తగ్గదని తెలిపారు. మండల మాల మహానాడు అధ్యక్షులు బేగరి బాల్ రాజ్ కార్యదర్శి సత్యం కమిటీ సభ్యులు మండల మైనార్టీ నాయకులు ఖలీల్ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్, బహుజన నాయకులు పాల్గొన్నారు.

# ఆటో వర్కర్స్ అక్రమ అరెస్టులను ఖండించండి : కాశీనాథ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన ఆటో వర్కర్స్‌లను వెంటనే విడుదల చెయ్యాలని యియుసిఐ కార్మిక సంఘం నాయకులు, సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కే. కాశీనాథ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000/- జీవన భృతి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారం వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన తర్వాత చాలామంది మహిళలు ఆటోలు ఎక్కకుండా బసు ప్రయాణం చేస్తున్నారు. దీంతో ఆటో కార్మికులకు ఉపాధి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. రోజు వారీగా ఫైనాన్స్‌లు కట్టడం కూడా చాలా ఇబ్బందిగా ఉన్నదని, జీవితాలు వెల్లతీయడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళలకు ఉచిత బస్సు స్కీమ్ మంచిదే కానీ ఆటో వర్కర్స్కు ప్రత్యామ్నాయ ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం సూచించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న ఆటో యూనియన్ నాయకులను నారాయణపేట జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించారన్నారు. దీనిని టియుసిఐ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఆటో వర్కర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో వర్కర్స్‌కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్‌లను ఆటో కార్మికులకు వర్తింప చేయాలని. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఎస్ఈకి నూతన సర్కిల్ బాడిని పరిచయం చేసిన 1104 నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా నూతన సర్కిల్ బాడిని మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు స్వామి , రీజినల్ సెక్రటరీ పాండు నాయాక్ , వర్కింగ్ ప్రెసిడెంట్ యాదయ్యా గౌడ్ లు స్థానిక ఎస్.ఈ. సంజీవ రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసిన శాలువా పూలమాల తో సన్మానించారు. అలాగే ఎమ్.ఎన్.పి. డి.ఈ. శ్రీనివాస్ ను సన్మానించారు. అనంతరం నారాయణపేట నూతన సర్కిల్ ఎన్నికలు గత నెల 19 ను ఏకగ్రీవంగా నిర్వహించిన విషయం స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి ని పరిచయం చేయటం జరిగింది.



### సర్కిల్ నూతన బాడి

నారాయణపేట నూతన సర్కిల్ అధ్యక్షుడు పోలెమోని గోవింద్ రాజు, సెక్రటరీ మొగులప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారీ, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ నజీర్ ఎల్ఐ, బుచ్చయ్యా ఫోర్ మోన్, ఎక్బాల్ జేఏఓ, రమేష్ జేఏఓ. జెంగిటి మల్లేష్ అడ్మిన్ సెక్షన్, యాసిన్ ఎల్ఐ.రాఘ వేంద్ర శేట్టి ఎల్ఐ.పవన్ కుమార్ పరాడే ఎస్ఎల్ ఐ.చిన్నయ్యా ఎల్.ఎమ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జూల్.వెంకటేష్ ఆర్టీజన్ బండి ఆనంద్ రీజినల్ కోశాధికారిలను, మరియు డివిజన్ నాయకులు మన్యం మల్లేష్ గౌడ్, మల్లేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భీమప్ప, పరిజయం చేశారు. ఈ కార్యక్రమంలో 1104 డివిజన్ అధ్యక్షుడు మొగులప్ప, డివిజన్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయాక్, అడిషనల్ సెక్రటరీ మధుసూదన్ గౌడ్, మహబూబ్ నగర్ సెక్రటరీ శ్రీనివాస్, ఫోర్ మెన్ మల్లికార్జున్, పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

- జాతీయ మాల మహానాడు

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



**తాడూర్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మాల మహానాడు నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలాధ్యక్షుడు పెరుమాండ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి పాల్గొని కేంద్ర హెూంశాఖ మంత్రి అయినటువంటి అమిత్‌షా డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయ డం సరి కాదని భారతదేశానికి తండ్రి అంబేద్కర్ భారత పీడిత ప్రజలకు అణగారిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఓసిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు రాజ్యాంగాన్ని అందించి ప్రపంచంలో కెల్లా ఉన్నతమైన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించిన వ్యక్తిని అవమానపరచడం గౌరవ హెూదాలో ఉన్న అమిత్‌షాకి సరియైనది కాదని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మా హక్కుగా భావిస్తూ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెనుపోతుల పర్వతాలు ఎ.కురుమయ్య కాశీ విశ్వనాథ్, చింత కురుమూర్తి, తాడూరు మండల వైస్ ప్రెసిడెంట్ గద్ద కురుమయ్య, మొకు రాల అర్జున్ వెంకట్ స్వామి, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ మారేడు శివ శంకర్, కాశన్న సియంపి దాసరి శంకర్, సియంపి ఎడ్ల కురుమయ్య, చింత నారాయణ, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గుర్తింపు సర్వే



**అయిజ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** అయిజ మండల పరిధిలోని కుటకనూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులను గుర్తించే సర్వే కార్యక్రమం కొనసాగుతుంది. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు అందజేసిన వివరాలన్నిటిని గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ఇండ్ల వద్దకు వెళ్లి విచారణ చేస్తున్నారు.

# పార్లమెంట్ ముందు బీజేపీ ఎంపీల ఆందోళనలో పాల్గొన్న డికె.అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పార్లమెంట్ ఆవరణలో ఆదివాసీ మహిళ, బీజేపీ సీనియర్ ఎంపీలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాడిని ఖండిస్తూ శుక్రవారం బీజేపీ ఎంపీలు పార్లమెంట్ ముం దున్న గాంధీ విగ్రహం ముందు చేపట్టిన నిరసన ఆందోళనలో పాల మూరు ఎంపి డికె.అరుణ పాల్గొని నిరసన తెలిపారు. ఇలాంటి దాడులను భారత్ సహించదు అంటూ ప్లకార్డుల ప్రదర్శన చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఆమెతో పాటు ఈటెల రాజేందర్, లక్మణ్, ఇతర తెలంగాణ సహచర ఎంపీలు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీల్లో శనిగరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిల ప్రతిభ



**కోహెడ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీ ల్లో భాగంగా శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు కరాటే పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో 9వ తర గతి విద్యార్తినిలు టి.శ్రీనిధి, సిహెచ్.అంజలిలు విజేతలుగా నిలి చారు. టి.శ్రీనిధికి గోల్డ్ మెడల్‌ను, సిహెచ్.అంజలికి సిల్వర్ మెడల్‌ల ను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంథా లయ చైర్మ న్ కేడం లింగమూర్తిల చేతులమీదుగా అందజేశారు. విద్యార్థి నిలు ఇద్దరు ఆత్మ రక్షణకు సంబంధించిన కరాటే పోటీ ల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవడం పట్ల గర్వంగా ఉందని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎమ్.సరళ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థు లను ప్రశంసిస్తూ పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈ విద్యార్థుల కు పాఠశాలలో "రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్ష" పథకం కింద శిక్షణను ఇచ్చిన కరాటే మాస్టర్ ఎం.వంశీని పలువురు అభినందించారు.

# నిత్యాన్నదానానికి 25116 విరాళం



**అచ్చంపేట, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అన్న సత్రానికి దాసర్లపల్లి గ్రామ వాస్తవ్యు లు గంగుల నరసింహా రెడ్డి ధర్మపత్ని కవిత కుటుంబ సభ్యులు గౌతం రెడ్డి ధర్మపత్ని అర్చన, వరుణ్ రెడ్డి ధర్మపత్ని సుస్మారెడ్డి శ్రీ ఉమా మహేశ్వర స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ ఉమా మహేశ్వర దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి నిత్యాన్న దానానికి ఇరవై అయిదు వేల రూపాయలు విరాళం అందించారు. వారికి దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంబేద్కర్‌ను అవమానపరిచిన అమిత్‌షాపై నిరసన కార్యక్రమం

**• వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి. రమేష్**

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 20 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె. పర్వతాలు గారి ఆధ్వర్యంలో పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అధికార బిజెపి కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో మాట్లాడు తూ ప్రతిదానికి అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబే ద్కర్ అంబేద్కర్ అంటూ భజన చేస్తారు. ఆ అంబేద్కర్ అనే పేరు కాకుండా ఒక దేవుని పేరు స్మరించుకుంటే కొంచెం పుణ్యం అన్నా ఉంటుంది. అని డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్‌ని అవమాన పరిచి, కించపరుస్తూ, మాట్లాడడం జరిగింది. అందుకు నిరసనగా శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహమును పాలతో కడిగి పూలదం డతో నివాళులర్పిస్తూకేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా గారినీ తన హెూం శాఖ మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని అదే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి లేదా అంబేద్కర్ విగ్రహంకు మోకరిల్లుతూబహిరంగ క్షమాపణ చెప్పాలని ఎస్సీ పెడరేషన్ సభ్యులు నిరసన కార్యక్రమం తెలియ జేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ విచ్చేసిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రచించినటువంటి ఎన్నో హక్కులలో భాగంగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా భారత రాజ్యాంగంలోని హక్కులను పొందుతూఈరోజు గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరు పదవులు అనుభవిస్తున్నారని అలాంటి ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాతను ఈరోజు నీవు కించపరుస్తూ మాట్లాడడం సమంజసం కాదు ఇందుకు బహిరంగ క్షమాపణ చెబుతూడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ముందు మోకరిల్లుతూ క్షమాపణ చెప్పాలనీ శ్రీహరిరాజు కోరారు. శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఈరోజు నీవు కేంద్ర హెూంశాఖ మంత్రిగా పదవి చేపట్టినవంటే అది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యమే అని, అంతటి పవిత్రమైన హెూదాలో ఉంటూ నీవు ఈరోజు ఒక ప్రపంచ మేధావిని అవమాన పరుస్తావా...? అని, అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశన్న మాట్లాడుతూ పార్లమెంటులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కించపరిచి, అవమాన పరుస్తూ మాట్లాడిన అమిత్‌షా గుర్తించుకో దేవుళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసెటటువంటి మీకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత మీకు లేదని, మా దృష్టిలోమా బడుగు బలహీన వర్గాల దళిత పీడిత వర్గాలకు కనిపించే దైవం ఎవరైనా ఉన్నారంటే అది ఒక డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్గారే అని, అయోధ్యలో శ్రీరామ మందిరా నికి స్థలం విషయంలో జరిగినటువంటి కోర్టు కేసులో ఏ దేవుడు వచ్చి ఆ యొక్క రామ మందిరం స్థలం గురించి మాట్లాడలేదు, కానీ మాఆరాధ్య దైవం డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంను గౌర విస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. అని ఇది గౌరవ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గొప్పతనం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంకి సంఘీభావం తెలుపుతూ శ్రీరంగాపూర్



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, బిసి ఫెడరేషన్ ఉమ్మడి మండల కన్వీనర్ శివకుమార్ నాయుడు, పర్వతాలు, పి. శ్రీనివాసులు, జె ఆశన్న, చిన్న చంద్రయ్య, పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

**• డిసీసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్**



**నర్సాపూర్, 20 డిసెంబర్, (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విలేక రులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజకీయ పబ్బం కోసం అంబేద్కర్ జపం చేసి అధి కారంలోకి వచ్చిన తర్వాత అయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చెటని అన్నారు. అంబేద్కర్‌పై దాడి అంటే రాజ్యాంగంపై దాడిగానే దేశంలోని ప్రతి పౌరుడు భావిం చాలని అన్నారు. అతని వాఖ్యలను సుమోటాగా తీసుకొని అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మంత్రి పదవి నుండి తొలగించాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా అనుచి తంగా మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను అమిత్‌షా వెనిక్కీ తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఆంజనేయ గౌడ్ హేచ్చరించారు.

## ఘనంగా రాఘవేంద్రస్వామి 109వ ప్రతిష్టాపనోత్స వేడుకలు

**• రథోత్సవంలో పాల్గొన్న భక్తులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట రాఘవేంద్రస్వామి అల యంలో 109వ సంవత్సరపు ప్రతిష్టాపనో త్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం పన్నెండు గంటలకు మహర థోత్సవం వైభవోపేతంగా జరిగాయి. విద్వాన్ అనిల్ దేశాయి రాఘవేంద్ర స్వామి మహిమలను కోనియాడారు. కోలిచిన వారికి కోంగుబంగారంగా రాఘవేంద్ర స్వామి నిలుస్తున్నారని ప్రతి ఒక్కరిలో దైవ చింతన పేంపొందలన్నారు. ఆలయ అర్చ కులు నర్సింహచారి, శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతనంద, రాఘవేంద్రసేవా సవి0తి సభ్యులు లక్ష్మీకాంత్ రావు, శ్రీనివాౖరావు, నర్సింహ. శ్రీపాద్, సీతారామారావు, శేషు, అనిరుద్ధ, ధరణిదర్, దీరజ్, విద్యాధర్, ప్రకాష్, ప్రసాద్, మంజునాద్. ప్రహ్లాద్. రాజేంద్ర ప్రసాద్ తదితరులున్నారు.



## మోకాళ్లపై నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నారాయణపేట జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నేటితో తొమ్మిదవ రోజుకు చేరింది. శురవారం ఉద్యోగులు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. నేటి దీక్షకు రాష్ట్ర బాషాపాధ్యాయా సంఘం జిల్లా అధ్యక్షులు యశ్వంత్, లక్ష్మీకాంత్, సత్యనారాయణ కామ్మే, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ గొడుగు నర్సిములు, అసిస్టెంట్ జిల్లా యువజన క్రీడా అధికారి సాయినాథ్, తెలంగాణ రాష్ట్ర వ్యాయమ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్, వ్యాయమ ఉపాద్యాయులు రత్నయ్య, రాజశేఖర్, రామకృష్ణరెడ్డి, శ్రీధర్, ఆంజనేయులు, అనంత్ సేన, అపిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా బాషాపాధ్యా యా సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీ




చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. మిగితా ఉపాధ్యాయులు ఏవిధంగా అయితే విధు లు నిర్వహిస్తారో మీరు కూడా అలాగే విధులు నిర్వ హిస్తారని కానీ జీతాలలో చాలా వ్యత్యాసం ఉందని కావున ప్రభుత్వం స్పందించి బేషరతుగా సమగ్ర శిక్ష న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. నేడు సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర వ్యాయమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజ నం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జాక్ అధ్య ఓక్షులు ఎల్లాగౌడ్, అల్తాఫ్, గౌరమ్మ, విజయ, శాలిని, రాజ్యలక్ష్మి, అశ్విని, వెంకటరెడ్డి, కృష్ణకు మార్, నవీన్, అనితలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా చిత్రపట్టం దహనం





**నర్సాపూర్, డిసెంబర్20, (జనంసాక్షి) :** నర్సాపూర్‌లో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా చిత్రపటాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌పై అమిత్‌షా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం విచారణకరమని కేంద్ర హెూంశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అతని వ్యాఖ్యలు సుమోటోగా తీసుకొని పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి కేంద్రమంత్రి పదవి నుండి తొలగించాలన్నారు. మొదటగా పట్టణం చిల్డ్రన్ పార్క్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బస్ స్టాండ్ వద్దకు ర్యాలీగా వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు అశోక్, హబీబ్ ఖాన్, ఉదయ్ కుమార్, రాజు యాదవ్, అజ్మత్, లలిత,సాగర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్



**మఖ్తల్, డిసెంబర్ 20, (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. శుక్రవారం పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రాణాచారి శాంతి కుమార్‌కు షాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు బూత్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పార్టీలోని కార్యకర్తలు నాయకులు అందరు కలిసికట్టుగా అభ్యర్థుల విజయానికి కృషి చేసి అత్యధిక పంచాయతీ సర్పంచులను గెలుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అసెంబ్లీ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతన్యపాండ్ రెడ్డి రతంగ్ పాండు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ మఠం మయుర్నాథ్, భాస్కర్, కౌన్సిలర్ రాంమాధవ్, మంజునాథ్, పూల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లా పోటీలో చిలప్ చేడ్ మండల విద్యార్థి

- జిల్లా స్థాయి బ్యాడ్మింటన్‌లో రన్నర్‌గా కీర్తిశ్రీ
- మండల స్థాయి కోకో, కబడ్డీలో విన్నర్‌గా కీర్తిశ్రీ

**చిలప్ చేడ్, డిసెంబర్20, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సీఎంకు పోటీలో భాగంగా మెదక్ జిల్లాలో జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహించగా చిలప్ చేడ్ మండలానికి చెందిన విద్యార్థి జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో కీర్తిశ్రీ రన్నర్ కప్ గెలుపొందడం జరిగింది జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీల్లో అలాగే మండల స్థాయి సీఎం కప్ పోటీలో కబడ్డీ,కోకో,పోటీలలో కీర్తిశ్రీ మొదటి బహుమతులు సాధించడంతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది విద్యార్థి కీర్తిశ్రీ జిల్లాస్థాయి మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రెండు పోటీలలో జిల్లా స్థాయి పోటీలో రన్నర్ కప్ గెలుపొందగా మండల స్థాయిలో రెండు కబడ్డీ కోకోలో



మొదటి బహుమతులు సాధించిన విద్యార్థి కీర్తిశ్రీకి వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# తర్నికల్ తండాలో ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** కల్వకుర్తి మండలం లోని తర్నికల్ తండా చెందిన రాత్లావత్ సేవియా నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతుడి గురించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో సేవియా నాయక్ కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ మృతుడు కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, తర్నికల్ తండా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్య నాయక్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు రుక్ముద్దీన్, కృష్ణ, శ్రీను నాయక్, భాస్కర్ నాయక్, రాంలల్ నాయక్, వెంకటేష్ నాయక్, నరేష్ నాయక్, బాబులల్ నాయక్, సిద్దు నాయక్, సోమ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామ సభ

**ఝరాసంగం, డిసెంబర్ 20, (జనంసాక్షి):** మండలంలోని తుమ్మన్‌పల్లి పంచాయతీలోని అదనపు గ్రామంగా (అమ్లేట్ గ్రామం) ఉన్న సంగం (కే) గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని శుక్రవా రం జిల్లా డివిల్ పివో అమృత, ఎంపిడివో సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామస్తుల అభిప్రాయాలను వారు సేకరించారు. గ్రామానికి చెందిన ఎక్కువ మంది ప్రజలు తమ గ్రామాన్ని పంచాయతీగా చేయాలని గ్రామ సభల్లో తీర్మానించారు. అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్ ఆధ్వర్యంలో కూడా సంగం (కే) ను పంచాయతీగా చేయాలని ఎంపిడివో సుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు.




## పోలీసుల అదుపులో ఆటో కార్మికులు




**హత్నూర, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** ఆటో కార్మిక నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఇంటలిజెన్స్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు కార్మిక నాయకులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. వేకువ జామునే పోలీసులు కార్మిక నాయకుల ఇంటి వద్ద అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. జేఏసీ నాయకులనుండి ఎలాంటి పిలుపు లేదని అకారణంగా పోలీసులు అరెస్టు చేశారని కార్మిక నాయకులు చెప్పడం గమనార్హం. అరెస్టయిన వారిలో మోటార్స్, ట్రాన్స్పోర్ట్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, ఐఎన్టీయుసి మండలాధ్యక్షుడు భట్టు మారుతి రాజు, కృష్ణా గౌడ్, లక్ష్మారెడ్డి, ఖాజా బాయ్, నరసింహారెడ్డి, జమాలుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి, డిసెంబర్ 20, (జనంసాక్షి):** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని యశోదా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వనపర్తి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లోకాజీ రావును మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. లోకాజీరావుకు మెరుగైన చికిత్స అందజేయాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. అధైర్యపడొద్దని, తన సహాయ సహకారాలు ఉంటాయని నిరంజన్ రెడ్డి భరోసానిచ్చారు.

## వచ్చే బడ్జెట్‌లో శాశ్వత పరిష్కారం చేస్తాం

- పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి



**కృష్ణ, డిసెంబర్ 20, (జనంసాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామం లోని లక్ష్మీదేవి ఆలయం వెనకాల ఉండే కొత్త కొలి కాలనిలో వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని పంచా యితీ కార్యదర్శి రఘు స్వామి చర వాణిలో జనం సాక్షికి తెలిపారు. డ్రై నేజీ నీరు రోడ్లపై ఇప్పుడు పారడంలేదని గతం నుంచి డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపై పారుతున్నాయని అన్నారు. అయినప్పటికీ తాత్కాలికంగా చిన్నపాటి కాలువ తీసి, సమస్య లేకుండా మురికి నీరు రోడ్లపై పారకుండా పంచాయితీ కార్మికులతో కాల్వ పనులు చేశామని తెలిపారు. రానున్న బడ్జెట్‌లో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి తెలిపారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో కాటమోని రాజశేఖర్ గౌడ్



**పెబ్బేరు, డిసెంబర్ 20, (జనంసాక్షి):** హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం వనపర్తి జిల్లా జై గౌడ్ అధ్యక్షుడు కాటమోని రాజశేఖర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించారు. పెబ్బేరు మండలం సూగూరు గ్రామానికి చెందిన రాజశేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్య క్రమాలు, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ వాసులు మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు వేడుకలలో పాల్గొన్న జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దత్తురావు. ఈ సందర్భంగా దత్తురావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించాలి వాటి వల్ల విద్యార్థులు చురుకుగా ఉంటారని తర్వాత క్రీడాకారుడు అనేవాడు గడిచిపోయినా వాటిని మరిచి వచ్చే భవిష్యత్ గురుంచి ఆలోచించాలి అని అన్నారు. జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ మాట్లాడుతూ నేడు జిల్లా సీఎం కప్ పోటీలు విజయవంతం కావడానికి జిల్లాలో పనిచేస్తున్న పిడి,పిఈటిల కృషి ఉందని అలాగే ప్రతి సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుంది అని వాటికి గ్రామస్థాయిలో రిజిస్ట్రేషన్ లు చేసుకోవాలని కోరారు. నేడు చివరిరోజు అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో పాల్గొని విజయం సాధించిన వారికి మెడల్స్‌ను బహకరించడం జరిగింది.నేటి ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ నర్సిములు, పిడిలు రమణ, సాయినాథ్, రామకృష్ణ రెడ్డి, అనంతసేన, బాలరాజ్, ఆంజనేయులు, శ్రీధర్, శేఖర్, రాజశేఖర్, పారిజాత, అక్తర్ పాషా, పర్వీన్ పిఈటిలు కృష్ణవేణి, స్వప్న, రాజేష్, మంజుల, సవిత ఖేలో ఇండియా కోచ్ హారికలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు

- ఎస్ఎస్ఏ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయించే బాధ్యత పిఆర్‌టియు తీసుకుంటుంది
- పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి





**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, (జనంసాక్షి):** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు పిఆర్‌టియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ అధికారిక అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన, కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్య నాయక్ కలిసి మెదక్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పిఆర్టియు అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవని, సమాన పనికి సమాన వేతనం ఉండాలని సుప్రీం కోర్టు గతంలో చాలా సందర్భాల్లో చెప్పిందని నేడు విద్యావ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వంగ మహేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మార్సీలలో డీఈఓ కార్యాలయాలలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సిఆర్పిలుగా ఎంఐఎస్ కోఆర్డినేటర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా ఇంకా చాలా విభాగాలలో విద్యావ్యవస్థ సమాచారాన్ని సేకరించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని ఇక కేజీబీవీ పాఠశాలల్లో నిరుపేద బాలికలకు అంకిత భావంతో సేవలు అందిస్తూ పేదరికంలో ఉన్న బాలికలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్న కేజీబీవీ ఉపాధ్యాయినీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని నైట్ డ్యూటీలు, పని ఒత్తిడి తక్కువ వేతనంతో సమాజంలో కేజీబీవీ ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని ప్రాసెస్ పూర్తయ్యేలోపు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని వంగ మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మహేందర్ రెడ్డితో పాటు సమగ్ర శిక్ష ఉద్యోగుల మెదక్ ధర్నా శిబిరాన్ని అధ్యక్షులు దుర్గయ్య, సబ్బని శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, ఎల్.మల్లారెడ్డి, శిరిగే చంద్రశేఖర్. ఆశయ్య, సుభాష్ రెడ్డి, లింగం, నరేందర్ రెడ్డి, కేజీబీవీ మహిళా నాయకురాలు స్వరూప రాణి, మండల బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మాజీ జెడ్పీటీసి



**జిన్నారం, డిసెంబర్ 20, (జనంసాక్షి):** జిన్నారం మండలంలోని ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్ వైయస్సార్ కాలనీలో ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ రోజా బాల్రెడ్డి శుక్రవారం నాడు ఉదయం పర్యటించారు. వార్డులలో స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వివరించిన సమస్యలను విడతల వారిగా పరిష్కరించడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కాలనీ అభివృద్ధికి తాము ఎప్పుడు ముందుంటాము అని అన్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, రోడ్ల సమస్యలను చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లగా ఈ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు!! ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సతీష్ ముదిరాజ్, స్థానికులు వీరారెడ్డి, రఘునాథ్ రెడ్డి, మంకు రాజు, ముక్తర్, ఆది, స్థానిక మహిళలు తదిరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై కేసు కక్ష సాధింపు చర్యనే

- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం



**చేర్యాల, (జనంసాక్షి) డిసెంబర్ 20 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ కేసు కక్ష సాధింపు చర్యనే అని చేర్యాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్మూల ఈ స్పోర్ట్స్ ప్రాముఖ్యత తెలియక రేవంత్ సర్కార్ కావాలని కేటీఆర్ ని ఇబ్బంది పెట్టే కార్యక్రమం పెట్టుకుంద అన్నారు. ఈ ఫార్ములా వల్ల హైద్రాబాద్ ఈమేజ్ ప్రపంచ స్థాయిలో నిలుస్తుందని నాలుగు ఏళ్లు నిర్వహించేలా ఒప్పందం కుదుర్చుకున్నాం ప్రపంచ నగరాల్లో హైద్రాబాద్ ను ప్రథమ స్థానంలో నిలబెట్టడం కోసం కేటీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించి రాక్షస ఆనందం పొంతున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్ గౌడ్, నాయకులు అరిగే కనకయ్య, శనిగరం లక్ష్మణ్, ఏరోళ్ళ యాదగిరి, జంగని భిక్షపతి, సోషల్ మీడియా అధ్యక్షుడు బంగారిగల్ల కిరణ్, కోతి దాసు, తాళ్లపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా..!

- గ్యారంటీలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నం
- కెటిఆర్‌పై కేసు రాజకీయ కుట్ర
- బిఆర్ఎస్ మండల కార్యదర్శి శశి కుమార్



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 20, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నిస్తే కేసులు పెడతారా అని బిఆర్ఎస్ పార్టీ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతురు శశి కుమార్ మండిపడ్డారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసు నమోదు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు స్పందించారు. ఈసందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రశ్నించినందుకు కేటీఆర్‌పై కేసులు నమోదు చేస్తారా అని అన్నారు. ఈ ఫార్ములా రేస్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ పై కేసు నమోదు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. కేటీఆర్‌పై కేసు పెట్టిన విధానాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని పెట్టిన కేసును వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు.

# గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, (జనంసాక్షి):** ఈ నెల 22వ తేదీన కొల్చారం మండలంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మెదక్ చర్చ్, కొల్చారం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం సాంఘిక సంక్షేమ పాఠశాల లోడైనింగ్ హాల్, డార్మెటరీ, పరిసర ప్రాంతాలను అందుకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. గవర్నర్ పర్యటన రూట్ మ్యాప్‌ను ప్రకారం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. గవర్నర్ రాక మొదలుకుని కార్యక్రమాలు పూర్తిచేసుకుని తిరిగి బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించామన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సత్య కుమారి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తాసిల్దార్ మహమ్మద్ గఫర్మియా, ఎంపీడీవో కృష్ణవేణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతి ఫలం గౌరవ డాక్టరేట్



**హత్నూర, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నాగారం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు, జాతీయ సేవా రత్న కోటగల్ల శివరామకృష్ణ గౌరవ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక య్యారు. సేవా దృక్ప థంతో వారు చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఆసియా వేదిక్ అంత ర్జాతీయ సంస్కృతి పరిశోధన స్ఫూర్తి అకాడమీ ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 28న సికింద్రాబాద్ ముషీరాబాద్ లోని సిటీ కల్చ రల్ ఆడిటోరియంలో స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నే షనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, ఆకుల మహేందర్ చారిటబుల్ ట్రస్ట్, స్ఫూర్తి సకల కళావేదిక ఆధ్వర్యంలో ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకోనున్నట్లు శివరామకృష్ణ తెలిపారు.

## మూడవ రోజు న్యాయవాదుల నిరసన దీక్ష



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 20, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అనంతపురం గ్రామ గుట్టలలో కోర్టు నిర్మించరాదని గద్వాల పీజెపి క్యాంప్ స్థలంలోనే నూతనంగా కోర్టు భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గద్వాల న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం న్యాయవాదులు లత్తిపురం వెంకట్రాంరెడ్డి, టీ తరుణ్ కుమార్, తిమ్మారెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డిలకు పూలమాలవేసి దీక్షలో కూర్చోబెట్టారు. వారికి మద్దతుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డితో పాటు బిజెపి నాయకులు, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్నాభాషతోపాటు వారి నాయకులు, బేడ, బుడగ జంగాల నాయకులు,టిఆర్ఎస్ నాయకులు వెంకట్రాములు, గ్రంథాలయ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కొంతమంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు సంఘీభావం ప్రకటించారు.

# జిల్లా స్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలు ప్రారంభం





**మఖ్తల్, డిసెంబర్ 20, (జనంసాక్షి)** :తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్పు సైకిలింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్, సిఐ జి. చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు, వెంకటేష్ శెట్టి, సైకిలింగ్ జిల్లా కార్యదర్శి బి.గోపాలం, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్ జెండా ఊపి సైక్లింగ్ పోటీలను ప్రారంభించారు. మక్తల్ - కర్ని రూట్ లో రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలను బాల బాలికలకు నిర్వహించారు. డివైయస్ఓ వెంకటేష్ శెట్టి, ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ సైకలింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలను ఈ నెల 27 నుండి 29 వరకు హైదరాబాద్ మహేశ్వరంలో జరుగు రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు పంపుతామని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 300 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ సైకిలింగ్ క్రీడాకారులకు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం హెల్మెట్స్, టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు విష్ణువర్ధన్, నరేష్, ఈశ్వర్, దామోదర్, రమేష్ కుమార్, అమ్రేష్, రాకేష్, మీనా కుమారి, రాజేశ్వరి, శ్రీవాణి ,రేణుక, బి. దీప, పుష్పలత, స్వరూప, సౌమ్య, లత, విద్యాసాగర్, ఆంజనేయులు,లియాకత్ అలీ, నవనీత, డాక్టర్ వెంకటరమణ, మెడికల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

- **సీపీఎం నేతల డిమాండ్**



**వనపర్తి, డిసెంబర్ 20, (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షాను వెంట నే క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని పలువురు సీపీఎం, దాని అనుబంధ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సీపీఎం కేవీపీఎస్, సీఐటీయూ, గిరిజన సంఘం, తెలంగాణ రైతు సంఘం, వ్యవ సాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పరిధిలోని పాన్ గల్ అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్య నాయక్. ప్రజా సంఘాల నాయకులు భీమయ్య పాల్గొని ప్రసంగిస్తూ అమిత్ షా రాజ్యసభలలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమిత్‌షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని అంబేద్కర్ జపం చేయడం ఒక ఫ్యాషన్ అయిపోయిందని, అదే దేవుని తలుచు కుంటే స్వర్గానికి పోతారని మాట్లాడటం ఆయన మత తత్వ ధోరణిని, అహంకారాన్ని తెలియజేస్తుం దని అన్నారు. దీనిని ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తపనపడే వాళ్లు ఖండించాలని కోరారు. అమిత్షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దళితుల వెనుకబాటుతనాన్ని, అంటరానితనాన్ని తీవ్రంగా ప్రశ్నించి తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొరియాడారు. అమిత్‌షా అంబేద్కర్ను పలచన చేస్తూ వ్యాఖ్యలు చేయడం వాటిని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సమర్థించడాన్ని తీవ్రంగా ఖండిం చారు. భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ అంబేద్కర్ అని నేడు దళి తులు, గిరిజనులు, బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు ఉండడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అని అన్నా రు. భారత రాజ్యాంగం మార్పు అనేది బిజెపి లక్ష్యం అని దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశ పెట్టాలని యోజనలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఈ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవే తప్ప మరొకటి కాదని విమర్శించారు. హోం మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించామని వెంటనే అమిత్ క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రివర్గంలో మంత్రి పదవి నుండి రాజీనామా చేయాలని అన్నారు. లేనిచో భవిష్యత్తులో దశలవారీ పోరాటాలకు సిద్ధ మవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జమ్ములయ్య వెంకట య్య, వెంకటరెడ్డి. గిరిజన సంఘం నాయకులు దాసు లక్ష్మణ్, భీమ్లా, కెవిపిఎస్ నాయకులు. చంద్ర శేఖర్, మహేంద్రానాథ్, రామకిసాన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి



- **రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, మురళి**

**వీపనగండ్ల, డిసెంబర్ 21, (జనంసాక్షి)** : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి. బాల్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి మురళి మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల్ని అవమానించడమేనని అన్నారు. మనువాద రాజ్యాంగాన్ని అమలుచేసేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందని ఇందుకు అమిత్‌షా వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు.సామాజిక న్యాయం కోరుకునే మహనీయుడు డా. బి ఆర్ అంబేద్కర్‌ను అవమానించడం బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన నాయకులు, మంత్రులుకు పరిపాటిగా మారిందన్నారు. తక్షణమే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకటయ్య, సిఐటియు నాయకులు ఆశన్న, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్ గౌడ్, డివైఎఫ్ఐ నాయకులు జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, రైతు సంఘం నాయకులు నరసింహ. ప్రజా సంఘాల నాయకులు కురుమయ్య, జెట్టి కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల యాదవ కమిటీ అధ్యక్షులుగా గొల్ల నరేష్ యాదవ్



**మాగనూరు, డిసెంబర్ 20, (జనంసాక్షి)** : మాగనూరు మండల యాదవ కమిటీ నూతన అధ్యక్షునిగా గొల్ల నరేష్ యాదవ్ నూ ఎన్నుకున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్ల వెంకటయ్య తెలిపారు. కార్యదర్శిగా గొల్ల నారాయణ యాదవ్, కోశాధి కారిగా కోల్పూర్ మహేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన యాదవ కమిటీ సమావేశంలో యాదవుల అభివృద్ధికి పాటుపడతా మని నూత నంగా ఎన్నికైన సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా యాదవుల హక్కుల కొరకై పాటుపడతామని అన్నారు. నూతనంగా ఎన్నికైన యాదవ సంఘం సభ్యులకు జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటయ్య అభినందనలు తెలిపారు.

# ముగిసిన అంజన్న బ్రహ్మోత్సవాలు



**మఖ్తల్, డిసెంబర్ 20, (జనంసాక్షి)** : పడమటి ఆంజనేయ స్వామికి సాయంత్రం కల్ప వృక్షంలో ఉంచి సేవతొ గత ఎడురోజులుగా జరిగిన అంజన్న ఉత్సవాలను పూజారులు ముగింపు పూజలు చేశారు. అంజన్న ఉత్సవాలు ప్రారంభమైన రొజు నుంచి ఎడురోజులు వివిధ వాహనలతో నేడు ఎడవ రోజు ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కల్పవృక్షం లో ఉంచి ఆవరణలో గర్భాలయం చుట్టూ ప్రదక్షణ నిర్వహించి అనంతరం ఆలయం ప్రధాన అర్చకుడు ప్రాణేశ చారి ముగింపు ఉత్సవాలకు ప్రత్యేకంగా వివిధ రకాలపూలతో పూజలు చేసి మంగళ హారతితో ముగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ శామసుందర చారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

- **వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు**



**కల్వకుర్తి డిసెంబర్ 20,(జనంసాక్షి)** : శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శుక్రవారం ఉదయం 10 గంటలకు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు హాజరయ్యారు. వాసవి క్లబ్ నూ తన అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, జోన్ చైర్మన్ చిదిరె శ్రీనివాసులు, నీల లింగం, గుగ్గిళ్ళ శంకర్, ప్రధాన కార్యదర్శి నీల కోటీశ్వర్, కోశాధికారి మాచిపెద్ది రవికుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి నీలా స్రవంతి, కోశాధికారి మాచిపెద్ది కల్పన, వాసవి క్లబ్ సభ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, నారాయణరాజు, మాచిపెద్ది అశోక్, కల్వ ఆంజనేయులు, జూలూరు రవి, పోల ప్రవీణ్, జూలూరి ప్రకాష్, శివ్వ రాఘవేందర్, పాపిశెట్టి రవి, జూలూరి వీరేష్, జూలూరు విజయకుమార్, బాదం హరీష్, దాచేపల్లి తిరుపతయ్య,జూలూరి వినీల్ బాదం వెంకటేశ్వర్లు, వీరబొమ్మ శ్రీధర్, మరియు వనిత క్లబ్ సభ్యులు జూలూరి మౌనిక, నీల సునీత, దాచేపల్లి రోజా, మాచిపెద్ది లావణ్య, గంప శ్రీదేవి, చామల నిర్మల, శివ్వ పద్మ,వీరమల్ల శాంతి ,పూరి స్వప్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి



**మాగనూర్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో రహ్మేతుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఈనెల 31లోపు సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

## శ్రీపూరంలో ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్టపన



**నర్వ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** నర్వ మండల పరిధిలో శ్రీపూరం గ్రామంలో బుధవారం అమ్మవారిని ఆంజనేయస్వామి దేవాలయం నుండి డోలు బజంత్రిలతో ఎల్లమ్మ దేవాలయం వరకు ఊరేగింపుగ తీసుకొని వచ్చి నీటిలో ఉంచి మరునాడు హెూమాది కార్యక్రమలు నిర్వహించి అనంతరం వడ్ల ధన్యంలో ఉంచి, శుక్రవారం బ్రాహ్మణుల వేద మంత్రా లచే ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్టపన చేశారు. గ్రామంలో మహిళలు కొత్త కుండలో బోనాలు తీసుకువచ్చి అమ్మవారి మొక్కు చెల్లించు కున్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు పెద్దసంఖ్యలో పాల్గొని అందరి ని చల్లగా చూడాలని పాడి పంటలు మంచిగ పండాలని కోరుకున్నారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసా

- **మండల కాంగ్రెస్ నాయకులు.**



**వీపనగండ్ల, డిసెంబర్ 21, (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 2,09500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ వివిధ వ్యక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా కార్పొరేట్ ఆసుపత్రిలో వివిధ వ్యాధులతో చికిత్స చేయించుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసాగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, పోతుల వెంకట్ రెడ్డి, కావలి మహేష్, వైయస్ వెంకటయ్య, ఫోటో స్టూడియో రఘు, ఆదయ్య, బాల పీరు, గోపి, సంఘం వెంకటయ్య, పెబ్బేటి మహేష్ తదితరులు ఉన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న వారిలో బొడ్డుపల్లి నరసింహ, కానమోని శ్రీనివాసులు, బొడ్డుపల్లి విష్ణు, కటిక శ్రీనివాసులు, జొల్లు సోనీ, కేతేపల్లి శ్రీను, జ్యోతి, దయ్యపు పెంటయ్య, మీసాల బాలమ్మ, ఎల్లమ్మ చెక్కులు అందుకున్నారు.

## వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

- **చారకొండ పశువైద్యాధికారి శివకుమార్**



**చారకొండ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండలంలో పశువులకు వ్యాధులు నివరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు టీకాలు, గర్భకోశ చికిత్స తదితర వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులకు వ్యాధులు బారీన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పునుంత పశువైద్యాధికారి ప్రవీణ్, విఎల్ ఓ షేక్ మదర్, వెంకటేశ్వర్లు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంకై నేడు ఛలో హైదరాబాద్

- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్.**



**మక్తల్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఏం ప్లస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ జరిగే ధర్నాలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్‌కు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మున్సిపాలిటీలో సుమారు 65వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్, కనీస వేతనం అమలు కావడం లేదు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక నెలల తరబడి మున్సిపాలిటీలో వేతనాలు చెల్లించడం లేదు. కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించక పోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదు. రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్టర్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సి లలో నిర్ణయించిన మినిమం బేసిక్- పే కనీస వేతనంగా చెల్లిస్తున్న అన్యవైతి ఉంది. గత ప్రభుత్వం జీవో నెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీవోలో పేర్కొన్న కేటగిరీల వారి వేతనాలను మున్సిపల్ కార్మికులకు దీంతో 11 పిఆర్సి నిర్ణయించిన కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే మున్సిపల్ మహాధర్నాలో అధిక సంఖ్యలో మక్తల్ మున్సిపల్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు కర్రెమ్ కృష్ణ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మక్తల్ మున్సిపల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, టి మూర్తి, వెంకటగిరి, మారెప్ప, జి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ చట్టం ద్వారా సామాన్యులకు న్యాయం జరగాలి

- **బీఆర్ఎస్ జిల్లా నేత షేక్ జహంగీర్**



**వనపర్తి, డిసెంబర్ 20, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టాలనుకుంటున్న రెవిన్యూ చట్టం సామాన్యులకు మేలు కలిగించే విధంగా ఉండాలని జిల్లా వక్ఫ్ ఆస్తుల కమిటీ మాజీ సభ్యుడు బీఆర్ఎస్ నేత శేక్ జహంగీర్ కోరారు. శుక్రవారంఆయన వనపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ భూభారతి అమలుకు పలు సూచనలు, డిమాండ్లు చేశారు. ఆయన కథనం ప్రకారం భూములపై ప్రజలకు గల హక్కులను రక్షించడానికి గల రెవిన్యూ వ్యవస్థ పై ప్రభుత్వాలు మారినప్పుడల్లా చట్టాలు మార్చడంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. భూములకు సంబంధించి ఒక సమగ్రమైన చట్టం ప్రజలకు ఎంతో అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ధరణి బంగాళాఖాతంలో వేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త రెవిన్యూచట్టం 2024 తో రైతులకు ప్రజలకు వ్యాపారస్తులకు న్యాయం చేకూరుతుందా. ధరణి లో ఉన్న లోపాలను కొత్త రెవెన్యూ చట్టం ఎంతవరకు సవరిస్తుంది. రెవెన్యూకు తాసిల్దార్, ఆర్డీవోలకు గత ప్రభుత్వం వారికి గల విచక్షణ అధికారాలను తగ్గించి కలెక్టర్లను బాధ్యులను చేయడం జరిగింది. ఇప్పుడు వచ్చే కొత్త రెవిన్యూ చట్టంలో ఆర్డీవోలకు మూటేషన్ అధికారాలు ఇవ్వడం పైరవీకారులకు అవకాశం ఇచ్చినట్లే.దస్తావేజులకు హద్దుల నక్ష ఏర్పాటు చేస్తామని, చెప్తున్న ప్రభుత్వం తెలంగాణలో గల 612 మండలాలకు ఎంతమంది సర్వేయర్లు ఉన్నారు. హద్దుల నక్ష ఏర్పాటు చేయడం ఇంతకు సాధ్యమేనా. కొత్త రెవిన్యూ చట్టం ద్వారా బి పార్ట్ లో ఉన్న దాదాపు 18 లక్షల దరఖాస్తుల సమస్యలు పరిష్కారం అవుతాయా. 2014 కంటే ముందు గల ఆర్ఓఆర్ రికార్డు పద్ధతిని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందా. 18 రాష్ట్రాలలో రెవెన్యూ చట్టాన్ని స్టడీ చేసి ప్రవేశపెడుతున్న కొత్త రెవెన్యూ చట్టం 2020 కంటే ముందు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ కాబడిన దస్తావేజులకు సేల్ డీడ్ జీపీఏ ఏపీజీఏ, సవరణలకు పరిష్కారం దొరుకుతుందా. ఇలా అర్థం కాని చిక్కుముడ్లు ఎన్నో ఉన్నాయి. వాటన్నిటికీ కొత్త రెవిన్యూ చట్టం పరిష్కారం చూపుతోందా. ఇండ్ల మధ్యన రాబడిన ఖాళీ స్థలాలకు ఎలాంటి పట్టా పాస్ పుస్తకాలు లేవు. కేవలం రికార్డులో మాత్రమే వాళ్ళ పేరు కలదు. రేపు రాబోయే రోజులలో ఆ పట్టదారుల సమస్యను ఈ చట్టం ఎలా పరిష్కరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టం 2024 అమలు చేసేటప్పుడు రెవెన్యూలో సామాన్యుల గల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ చట్టం అమలు చేయాలి. అంతేతప్ప రాజకీయాల కొరకు కాదు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఉన్న నాయకులు రాజకీయాలు పక్కన పెట్టి ఈ చట్టంలో మార్పులు, చేర్పులు చేసి సామాన్యులకు న్యాయం జరిగే విధంగా శాస్త్రీయంగా ఈ చట్టం ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ఎలాంటి రూల్స్ ఫ్రేమ్ చేయకుండా భూభారతి అమలుచేయడం తగదు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణి పేరు మార్చి భూ భారతిగా చేయడం తప్ప ఇందులో కొత్త విషయం ఏం లేదని షేక్ జహంగీర్ వివరించారు.

# యాదవులు రాజకీయాలతో పాటు ఆర్థికంగా బలపడాలి

- **మక్తల్ మండల నూతన కమిటీ సభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్**



**మక్తల్, డిసెంబర్ 20, (జనంసాక్షి)** పట్టణ కేంద్రంలోని ఆర్, బి గెస్ట్ హౌస్ ఆవరణలో శుక్రవారం మక్తల్ మండల స్థాయి అఖిలభారత యాదవ మహాసభ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, సదర్ కమిటీ నిర్వహణ కమిటీ అధ్యక్షులు గొల్ల బాలప్ప కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో యాదవ మహాసభ మండల నూతన కమిటీ యాదవ యువజన సభ మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాములు యాదవ్ టీచర్,మండల అధ్యక్షునిగా తిరుమలాపూర్ కూర్మన్న యాదవ్, ఉపాధ్యక్షులుగా కర్ని బైక్ మెకానిక్ ఈద భీమేష్ యాదవ్‌ను, ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు మన యాదవులకు ప్రాముఖ్యతను ఇచ్చే విధంగా మన ప్రవర్తన ఉండాలని మన కులంతోపాటు సాటి కులాల మనుష్యుల మనసులను జయించి పార్టీ టికెట్లను సాధించాలని టికెట్లను సాధించడమే కాకుండా గెలుపును కూడా ఆస్వాదించాలని రాజకీయ అధికారమే మన బంధువుల నిత్య సమస్యలకు పరిష్కారమని అన్నారు. అంతేకాకుండా సనాతన సంస్కృతి రక్షణలో మన కుల సంఘం కూడా ధార్మిక పరంగా అభివృద్ధి చెందాలని భారత ప్రతిష్టకు పెంచే విధంగా మన ప్రవర్తనను మలుచుకోవాలని మన పిల్లలను మంచి స్థాయిలో చదివించి ఉద్యోగ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మన కుటుంబ వ్యవస్థను రక్షించే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యాదవ్ మహాసభ జిల్లా నాయకులు శాసముల బాలప్ప యాదవ్, జి. చిన్నయ్య యాదవ్, సర్పంచ్ నగేష్ యాదవ్, జిల్లా యువ నాయకులు రాజేష్ యాదవ్ ఉప కోశాధికారి చెన్నప్ప వనాయకుంట నరసింహ యాదవ్,జిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ వెంకటేష్ యాదవ్ సదరు కమిటీ జైంట్ కన్వీనర్ చెన్నకేశవులు యాదవ్ మీడియా నాయకులు జెసిబి నాగులు యాదవ్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ వెంకట్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి.

**కల్వకుర్తి, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా తన స్వగ్రామం మార్చాలలో తమ కుటుంబ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకట్ రెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి గౌరవమైన గెజిటెడ్ హెడ్మాస్టర్ వృత్తిని పార్టీలో పని చేయటానికి ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలని ఉద్దేశంతో ఉద్యోగంలో ఉంటే తను ఎంచుకున్న మార్గం లక్ష్యం నెరవేరాలంటే ఉద్యోగం ఆటంకంగా ఉన్నదనే ఉద్దేశంతో ఉద్యోగానికి రాజీనామా చేశారని గుర్తు చేసుకున్నారు. నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జెవివిలో ఉండి సైన్స్ ప్రచార కార్యక్రమాలు ఎన్నో చేశారని అన్నారు. సిపిఎం పార్టీ కార్యదర్శిగా అనేక భూ పోరాటాలు వంగూరు మండలం తలకొండపల్లి మండలంలో సీలింగ్ భూములు గైరానుభూములు పేదలకు పంచే విధంగా ఉద్యమాలు చేశారని తెలిపారు. చౌదర్పల్లి, గట్టుపల్లి అనేక గ్రామాల్లో భూ పంపిణీ చేయించారని సరైన అవకాశాలు లేక చదువుకు దూరం అయ్యే పరిస్థితిలో ఉన్నటువంటి అణగారిన కులాలకు చెందిన వారిని చేరదీసి గోరటి వెంకన్న లాంటి అనేకమంది దళిత విద్యార్థులను చదువుపట్ల మక్కువ పెరిగేలా ప్రోత్సహించి ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దటానికి కృషి చేశారని అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి విజయలక్ష్మి, కూతుళ్లు సునీత, సుమలత మరియు అల్లుళ్ళు సిపిఎం పార్టీ కల్వకుర్తి ఏరియా కమిటీ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పరశురాములు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు కిషోర్, కాజా పాషా, మరియు ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, విజయ్ ఆమనగల్ ఏరియా కమిటీ కార్యదర్శి కానుగుల వెంకటయ్య సిపిఎం పార్టీ తలకొండపల్లి మండల నాయకులు చెన్నయ్య, పెంటయ్య, పోచయ్య, సాయిలు, డివైఎఫ్ఐ నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాలలను సూపర్వైజర్లు విధిగా పర్యవేక్షించాలి







- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో, (జనంసాక్షి) :** అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాలలను మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ లు సక్రమంగా పర్యవేక్షణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓలు, సూపర్ వైజర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలను ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చినందున అంగన్ వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా ప్రభుత్వం జరీ చేసిన మార్గదర్శకాల మేరకు ఆట, పాటలతో కూడిన విద్య, పౌష్టిక ఆహారం అందించాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాలలలో మండలాల వారిగా సెక్టర్లలో పని చేస్తున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాలలలో ఏ మండలంలో పని చేస్తున్న సెక్టార్‌ల పరిధిలో పని చేస్తున్న వారిని ఆయా మండలాల పరిధి లోని సెక్టార్‌లలో పని చేసేలా హేతు బద్ధీకరణ చేయాలని సూచించారు. అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించడంలో అలసత్వం వహించడం పట్ల సి.డి.పి.ఓ లను, సూపర్ వైజర్ లను కలెక్టర్ హెచ్చరించారు. బరువు తక్కువ ఉన్న 5 సంవత్సరంల లోపు పిల్లలను గుర్తించి ఎన్ ఆర్ సి సెంటర్ కు పంపించాలని, సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూపర్వైజర్‌లు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసే సమయంలో లోకేషన్‌తో వచ్చే ఫోటోలను ఆప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఫీల్డ్‌లో ఒక్క సూపర్వైజర్ కూడా ఎక్కడ కనిపించడం లేదని, గర్భిణుల ఇంటికి వెళ్లి వారి గురించి అడిగి తెలుసుకోవాలని, ఆప్‌లో ఎప్పటి కప్పుడు డేటా అప్లోడ్ చేయాలని సూచించారు. అంగన్వాడీలో ఫ్యాన్లు, లైట్లు, టైమ్ టేబుల్, టాయిలెట్స్, పిల్లలకు యూనిఫాం వంటివి ఏర్పాటు చేయాలని, మండలానికి ఒక మోడల్ సెంటర్‌గా ఏర్పాటు చేయాలని అన్నారు. అంగన్వాడీ, పూర్వ ప్రాథమిక పాఠశాలలో స్థలం ఉన్న చోట న్యూట్రీ గార్డెన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మహిళా, శిశ, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనాబేగం పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో పూర్వ విద్యార్థులు

- అక్కల రామన్ గౌడ్



**వనపర్తి టౌన్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** వనపర్తి ప్రభుత్వ రాణి లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు దేశ రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్నారని అప్పటి పూర్వపు విద్యార్థి అక్కల రామన్ గౌడ్ అన్నారు, చిన్ననాటి నుంచి విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో ఏపీవీపీ నుంచి మొదలుకుంటే బిజెపి వైపు విద్యతో పాటు రాజకీయ రంగంలో ఎంతో కృషిచేసి రాజకీయాలను శాసిస్తున్నారని ఆయన సందర్భంగా అన్నారు, ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు రాజకీయ నాయకులతోపాటు న్యాయస్థానాలలో ,పోలీస్ శాఖలో విద్యాశాఖలో, ఇంజనీరింగ్ , డాక్టర్లుగా ఉన్నత శిఖరాలు చేరుకున్నారని ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేక పోతున్నామని ప్రతి ఒక్కరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, స్వర్ణోత్సవాలు ప్రతి ఒక్కరి బాధ్యతగా 1974 నుంచి ఇప్పటివరకు చదువుకున్న బాల బాలికలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**ఉర్కొండ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండలంలోని రేవల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాభోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు ప్రధానోపాధ్యాయుల ద్వారా పరిశీలించడం జరిగింది. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటే భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రేవల్లి, తిమ్మనపల్లి గ్రామాల నర్సరీలను పరిశీలించడం జరిగింది.



# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

- ఎర్రవెల్లి ఎర్రవెల్లి తండా ముంపు గ్రామాలపై అసెంబ్లీలో ప్రస్తావనపై



**చారకొండ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండలంలోని గోకారం ప్రాజెక్టులో భాగంగా ఎర్రవెల్లి, ఎర్రవెల్లి తండా ముంపుకు గురవుతున్న నేపథ్యంలో అసెంబ్లీలో మ్మెల్యే కశిరెడ్డినారాయణ ప్రస్తావిస్తూ ఆయా గ్రామాలు ముంపుకు గురికాకుండా చూడాలని కోరడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నేత శ్రీనివాస్ ర్వేర్యంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్



**మల్దకల్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తహసిల్దార్ జుబేర్ మొహియుద్దీన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజనం అమలు తీరును, మెనూ అమలు తీరును, స్టాక్ పాయింట్‌ను భోజన తయారీకి ఉపయోగించే కూరగాయలు, దినుసులు, నూనెలు, మసాలాపొడి వాటి తయారీగడువు తేదీ లను పరిశీలించారు. వంట చేసే విధానమును, హ్యాండ్ వాష్ ఏరియా, టాయిలెట్‌ల నిర్వహణను పరిశీలించారు. యండిఎం రైస్ స్టాక్ రిజిస్టర్, ఫుడ్ సేఫ్టీ కమిటీ రిజిష్టర్, ఫుడ్ టేస్ట్ రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల ఎంఈఓ జి సురేష్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, నాగేశ్వర రావు, బలరాం, మంజులభాయి, ఇంచార్జి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# వీరసముద్రం కట్టను పరిశీలించిన నాయకులు, అధికారులు



**శ్రీరంగాపూర్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల వీరసముద్రం నీరు వృధాగా కిందికి పోవడాన్ని సంబంధిత అధికారుల తెలియజేయగావీరసముద్రం చెరువును శుక్రవారం రోజున మండలతహసీల్దార్ మురళి గౌడు సంబంధిత ఇరిగేషన్ అధికారులు డి.కిరణ్ కుమార్ తెలియజేయగా వీర సముద్రం చెరువును పరిశీలించమని సంబంధిత ఏ ఈ రాము గారిని ఆదేశించారు. అధికారులతో పాటు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి వీరాసముద్రం కట్టను పరిశీలించడం జరిగింది.ఇట్టి విషయం పై స్పందించి ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి పూర్తి స్థాయి పరిశీలన జరిపించి రంద్రాలను త్వరిత గతిన ఎలాంటి ప్రమాదం జరగకుండ మరియు నీళ్లను వృధా కాకుండసమస్యను పరిష్కారం చేయవలని ఒదిగా ఉన్నత అధికారుకులకుకూడ చూచిస్తాను అన్నారు.స్పందించి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అధికారులతో మాట్లాడుతాను అని చెప్పడంతో నాయకులు ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగా పురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల బిసి సెల్ ప్రెసిడెంట్ పలుస రాజ గౌడు, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఈరపాగ కురుమన్న తాటిపాముల కాంగ్రెస్ నాయకులు మండగిరి చిన్న గోవిందు నీరెడీలు బోయ రామచేంద్రయ్యమరియు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారులు వార్డు అధికారులకు సహకరించాలి

• **మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు**

**నర్సాపూర్, డిసెంబర్20, (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు దరఖాస్తుదారులు వార్డు అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు సూచించారు. శుక్రవారం విలేక రులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే అన్ని వార్డులలో కొనసాగుతోందని సర్వే నిర్వహిస్తున్న వార్డు అధికారు లకు దరఖాస్తుదారులు సహకరించాలిని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు ఎంపికైన 5వ వార్డులో 232 దరఖాస్తులు వచ్చాయని అందులో 176 ఇండ్ల సర్వే పూర్తి చేసిమని మిగిలిన 56 ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరలో పూర్తి చేస్తామని దరఖాస్తుదారులు సహకరించాలన్నారు.

## సభా మర్యాదలు పాటించని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

• **కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి**



**దౌల్తాబాద్, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అగౌ రవ పర్చిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి అన్నారు. ఓ స్పీకర్ ను అవమా నించిన వారి సభ్యత్వం రద్దుకు డమాండ్ చేస్తు న్నామన్నారు. గతంలో సంపత్ కుమార్ పేపర్ విసిరేస్తే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలని స్పీకర్ కోరుతున్నామన్నారు. నిన్న ఔటర్ స్కాంలో కేటీఆర్‌ని ఇరికించినందుకు కవర్ చేసుకునే పనిలో హరీష్ రావు ఉన్నారని కేటీఆర్, కేసిఆర్ మెప్పుకోసం స్పీకర్ ముందు విన్యాసాలు చేస్తున్నాడని మండిపడ్డారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** మెదక్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కామాటి కిషన్ మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను కామాటి మాధవి, కృష్ణ శాలువతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సి పల్ కౌన్సిలర్‌లు మామిళ్ల ఆంజనేయులు, కొట్టాల విశ్వం, ఆరేళ్ల గాయత్రి, గడ్డమీది. యశోద, కిషోర్, జయరాజు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కో కన్వీనర్‌లు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, నాయకులు ఉన్నారు.

## బెజ్జంకిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్రికెట్ టోర్ని.

**బెజ్జంకి, డిసెంబర్20, (జనంసాక్షి):** బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ (కేపిఎస్) 20-20 క్రికెట్ టోర్నీ ఈ నెల 29న ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తిప్పారపు మహేష్, దుమాల సురేష్,బండి వేణు యాదవ్ పేర్కొన్నారు. నూతన గ్రామ పంచాయితీ ఆధార్ కార్డు ప్రాతిపదికన ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామ న్నారు. టోర్నమెంట్ ఎంట్రీ ఫీజు 3500గా నిర్ణయించారు. టోర్న మెంటులో పాల్గొనదలిచిన క్రీడాకారులు 29 తేదీలోపు 1000 రూపాయలతో పేరు నమోదు చేసుకొవాలని సూచించారు. గెలుపొం దిన జట్టుకు మొదటి బహుమతి 40 వేలు, రెండవ బహుమతి 20 వేలు గా నిర్ణయించారు. క్రీడాకారులు వారి ఆధార్ కార్డు తప్పక తీసుకురావాలని సూచించారు. పాల్గొనే జట్టు తిప్పారపు మహేష్ 9959313535, దుమాల సురేష్9010051678, బండి వేణు యాదవ్ 888568413, వడ్లూరి రాజు6301220130, సంపంగి విజయ్ 9908642405, దండ్ల రాము 7702924834లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## స్వలాంభన కొరకే దీక్షలు, దీక్షలను విరమించుకోవాలి

• **బార్ అసోసియన్ జిల్లా కార్యదర్శి కె. షఫీ ఉల్లా.**

• **మాజీ జిల్లా కార్యదర్శి శ్రీధర్.**

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 20, (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ముందు నిరాహార దీక్షలు చేయడము అభివృద్ధికి నిరోధకమని బార్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొండాపురం షఫీ ఉల్లా, మాజీ కార్యదర్శి శ్రీధర్ శుక్రవారం విలేకరులతో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆఫీస్ లో భూమి ఇవ్వడానికి వీలు కాదని జిల్లా అధికారులు తేల్చి చెప్పిన కొంతమంది న్యాయవాదులు మొండిపట్టు పట్టి ఇక్కడే ఇంటిగ్రేటెడ్ జిల్లా కోర్టు కాంప్లెక్స్ ను నిర్మించాలని, అనంతపురం వద్ద 10 ఎకరంల స్థలం ఇచ్చారని దానికి ఆర్ వో సి/433/2019, 13/12/2024 ద్వారా 99.28 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా వారు అన్నారు. 99.28 రూపాయల కోట్లతో ఇంటిగ్రేటెడ్



కోర్టు కాంప్లెక్స్ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి 81 కోట్ల రూపాయలు మంజూరు చేయక, గద్వాల జిల్లాకు మాత్రం ల్యాండ్ డెవలప్మెంట్ కోసం మొత్తము 99.28 కోట్ల రూపాయలు అదనంగా మంజూరు చేశారని వీటిని వెనుక్కు పంపడానికి ఇన్ని ధర్నాలు, కోర్టు బందులు వారి కుట్రలో భాగమేనని, వాస్తవాలను కప్పిపుచ్చి తమ అవసరాల కొరకు నిరసనలు చేస్తున్నారని 368 సర్వేనెంబర్ పూడూరు శివారులో టిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిందని ఆ స్థలము జిల్లా జడ్జి ఆధీనంలో తీసుకోవడం జరిగిందని, 60, 40 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటిగ్రేటెడ్ కోర్టు కాంప్లెక్స్ కొరకు మంజూరు చేశాయని, గతంలో కూడా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్‌ని కలిసి పిజెపిలో స్థలం కావాలని కోరిన అక్కడ లేదని జిల్లా అధికారులు తెగేసి చెప్పినట్లు జిల్లాలో ఎక్కడ ఖాళీ స్థలం లేదని జిల్లా అధికారులు ఎన్నిసార్లు చెప్పినా దీక్ష చేస్తున్న వారు పెడచెవిన పెట్టి అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని, ఇప్పటికైనా తమ న్యాయవాద మిత్రులు నిరసనలు కొనసాగితే అది ప్రజలకు, జిల్లాకే నష్టం జరుగుతుందని నిధులు వెనక్కి పోయే అవకాశం ఉందని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని, న్యాయవాద మిత్రులు దీక్షలను విరమించుకోవాలని వారు అన్నారు.

## బీఆర్ఎస్‌ను బదనం చేయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం

• **చేర్యాలలో బీఆర్ఎస్ నేతల మీడియా సమావేశం**

**చేర్యాల, (జనంసాక్షి) డిసెంబర్ 20 :** బీఆర్ఎస్ పార్టీ ని బదనాం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని శుక్రవారం చేర్యాల పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఖండించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల నరసయ్య లు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రమును ప్రపంచంలో గుర్తింపు తెచ్చే విధంగా హైదరాబాదులో ఫార్ములా ఈ రేసును నిర్వహించి హైదరాబాదు నగరాన్ని ప్రపంచ దేశాలలో గుర్తించే విధంగా నిర్వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో నేడు కేటీఆర్ 55 కోట్లు నిర్వాణ ఖర్చు చేస్తే రాష్ట్రానికి దాదాపు 700 కోట్ల రూపాయలు ప్రయోజనం కలిగినప్పటికీ బిఆర్ఎస్ పార్టీని బదనం చేయాలని ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తూ ఇప్పటికి సంవత్సరం కాలం నుండి ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయకపోగా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్ర రాజకీయాలకు తెర



లేపుతున్నారని, బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లె రాజకీయ దురుద్దేశంతో కేటీఆర్ పై కేసులు పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్, మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, యూత్ ఇన్చార్జి శివగారిఅంజయ్య, టౌన్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, నాయకులు ఎర్రోళ్ల రామచంద్రం, బిరెడ్డి ఇన్నారెడ్డి, పచ్చిమడ్ల సిద్ధి రాములు గౌడ్, కోతి దాసు, బంగారుగల్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



**దౌల్తాబాద్, డిసెంబర్20, (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి సర్వే యాప్ ద్వారా అర్హులను గుర్తించేందుకు మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రతకార్డు,ఇంటి యజమానురాలు ఫోటో సేకరిస్తున్నా మన్నారు. తద్వారా యాప్‌లో పొందుపరచి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఆయన వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు డాకొల్ల ఆంజనేయులు గౌడ్, అల్వాల స్వామి తోపాటు కాంగ్రెస్ నాయకులు జిర్కపల్లి శ్రీనివాస్, పోషమైన శ్రీనివాస్, అల్వాల సత్యం ఉన్నారు.

## అమిత్‌షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

• **మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 20 :** బీజేపీ అగ్రనేత అమిత్ షా ను మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం మాల మహానాడు ఆధ్వర్యంలో అంగడి బజారులో కేంద్ర హెూం మంత్రి అమీషా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.. పార్లమెంటులో అమిత్ షా రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఏకవచనంతో కించపరుస్తూ అవమాన పరుస్తూ మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, చేర్యాల పట్టిన అధ్యక్షులు పుట్ట రాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, యూత్ నియోజకవర్గ ఇంచార్జి పాకనాటి భాస్కర్, మండల నాయకులు మద్దూరి కనకయ్య, బుట్టి శ్రీనివాస్, బడుగు అనిల్, కాటం భాస్కర్, ఎనమల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధితుడిని పరామర్శించిన నాయకులు



**జిన్నారం డిసెంబర్ 20(జనంసాక్షి) :** మండల కేంద్రం గుమ్మడిదలలో నివాస ఉండే కమ్మరి శ్రీనివాస్ చారి వృత్తిరీత్యా సెంట్రింగ్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. సెంట్రింగ్ పని చేస్తుండగా అకస్మాత్తుగా మొదటి అంతస్తు నుండి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిశుక్రవారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అధైర్య పడద్దని, ఈ కుటుంబాన్ని నేను అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం గుమ్మడిదల అధ్యక్షులు రవీంద్రచారి, సత్యనారాయణ చారి,లక్ష్మణ్ చారి,విగ్నేష్ చారి,రమేష్ చారి,మురళిచారి, నరసింహ చారి,బిక్షపతి చారి తదిరులు పాల్గొన్నారు .

## సర్పంచ్‌లను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీయే

### చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

### కాంగ్రెస్ బీసీ మండల నాయకుడు అంబటి అంజయ్య



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 20 :** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్లను మోసం చేసి వారి, ఆత్మహత్యలకు కారణమైంది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ బీసీ సెల్ మండల నాయకుడు, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని వారి కుటుంబాన్ని మాత్రమే బంగారు కుటుంబంగా చేసుకున్నారని అన్నారు. సర్పంచులకు బిల్లులు ఇస్తామని చెప్పి వారితో పని చేయించి వారికి బిల్లులు ఎగ్గొట్టి ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని చెప్పి వారికి నిధులు వారి ఆత్మహత్యలకు కారణమైంది. బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో గత ఎన్నికల్లో చెప్పిన విధంగా సంవత్సరంలోపే 6 గ్యారంటీలు అమలు చేసి ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం నిరూపించుకుందని అన్నారు. రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలుస్తుంది అని అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పి పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల ప్రజల ఓట్లను దండుకొని వారిని మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తుందని అది కొమ్మూరి ప్రతాప్ రెడ్డితోనే సాధ్యమని అన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు కూడా చెల్లించేది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వమే అని, మంత్రివర్యులు సీతక్క చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

## రాంపూర్ గ్రామ నూతన బిజెపి బూత్ కమిటీ నియామకం



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20 ( జనం సాక్షి):** మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ గ్రామ నూతన బిజెపి బూత్ కమిటీ ని మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నియమించారు. రాంపూర్ గ్రామ 5 వ బూత్ కమిటీ అధ్యక్షులుగా ఆకుల కృష్ణ, సెక్రటరీ గా చాకలి గోపి,లబర్థి ప్రాముఖ్ గా నెల్లి కృష్ణ, మాన్ కి బాత్ ప్రాముఖ్ గా పొడిచన్ పల్లి శేఖర్, వాట్స్ అప్ ప్రాముఖ్ గా దకమ్మ శేఖర్, బి ఎల్ ఏ ప్రాముఖ్ గా చాకలి యాదగిరి నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ ఎంపీటీసీ సామల మమత యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని,గొల్ల శివ కుమార్, దకమ్మ రవి, కాశం వెంకట్,ఉసికే నర్సింలు,కుమ్మరి ప్రసాద్,కుమ్మరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

### అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

### అంబేద్కర్ ను ఏక వచనంతో ఎవడు సంభోధించిన నాలుకలు కోస్తాం

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దశ దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు ప్రపంచ మేధావి అయినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఎవరు ఏక వచనంతో మాట్లాడిన, ఆయనను కించపరిచినట్లు మాట్లాడిన నాలుక కోస్తామని హెచ్చరించారు. ఆయన జీవితమే దేశ ప్రజల కోసం, అనగారిన వర్గాల కోసం త్యాగం చేసిన మహెూన్నత వ్యక్తి, అలాంటి వ్యక్తిని దేశ ప్రజలు అనుక్షణం గుర్తు చేసుకోవడం ఈ మనువాద బిజెపి నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుందన్నారు. అలాంటి మహనీయుడిపై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో




అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానించిన మనువాదకుల పై నోరు మెదపని మందకృష్ణ వైకరేంటో ఎవరు మనువాదులో రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గండీటి చిన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు టంకర దాసు, బ్యాగరి సత్తయ్య. జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా కోశాధికారి వాల్తాటి ఆంజనేయులు, హన్వాడ మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, మూసాపేట్ మండల కన్వీనర్ యాదయ్య, నాయకులు కర్రె రవికుమార్, బెండ శ్రీనివాసులు, చెన్నారాయుడు, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నాం

**కొండపాక,కుకునూరుపల్లి,డిసెంబర్,20(జనం సాక్షి):** రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొన లేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటంబమే లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తుందని మాజీ రాష్ట ఎంపీటీసీ ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ మండిపడ్డారు. శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి గొప్పగా పరిచయం చేసి హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ పై గౌరవం ఉండాల్సింది పోయి,నేడు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వం పై చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక అక్రమ కేసు పెట్టి ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ తెలంగాణ బిడ్డ కేటీఆర్ వెంటే ఉన్నారని , యావత్ తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్



చేశారు. కావాలని కాంగ్రెస్ పార్టీ కెటిఆర్ మీద తప్పుడు కేసు బనాయిస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రజలు మీకు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. ఇక ఇప్పుడు తాజాగా రూ. 45 కోట్లు ఫార్ములా-ఈ రేసింగ్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన మొత్తం గురించి ఒక అబద్ధాన్ని తెరమీదకు తెచ్చారని ,2023లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాదును ఫార్ములా-ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం అని ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ ప్రపంచ నగరాల్లో సరసన హైదరాబాద్‌ను నిలబెట్టింది కేటీఆర్ అని అన్నారు. కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్ష సాధింపుగా ఈ రేస్‌ను రద్దు చేసిందని ఇప్పుడు కేటీఆర్ మీద అక్రమ కేసులు బనాయించిదని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయన్నారు. నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుందని ప్రజాకోర్టులో నీరంకుశ ప్రభుత్వనీకి శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చలి మహిపాల్,పోల రమేష్ గౌడ్ ,మామిడి కృష్ణ ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా శాఖల సహకారంతో జీవన నైపుణ్యాలపై శిక్షకులకు (టిఒటి) శిక్షణ

**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 20( జనం సాక్షి ):** ప్లాన్ ఇండియా - సార్థక్ ప్రాజెక్ట్, జిల్లా విద్యా శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో, జీవన నైపుణ్యాల మీద శిక్షకుల శిక్షణ (టిఒటి) కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డిసిపియు) , చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (సిసిఐ), సఖి వన్ స్టాప్ సెంటర్, నుండీ సిబ్బంది, మరియు ఐదు మండలాల (మెదక్, హవేలీ గణ్పూర్, శంకరంపేట్-ఆర్, రామాయంపేట, కౌడిపల్లి) పాఠశాలల నుండి ఉపాధ్యాయులతో కలిపి మొత్తం 36 మంది పాల్గొన్నారు. జీవన నైపుణ్యాల విద్యను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు ఈ శిక్షణ ద్వారా పార్టిసిపంట్స్ నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డిఇఒ) ప్రొఫెసర్ డి. రాధా కిషన్ , డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ (డిడబ్ల్యుఒ) హైమవతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఓ) కే. కరుణ షీలా, మరియు అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్



(ఎఎంఓ) సుదర్శన మూర్తి పాల్గొన్నారు. డిఇఒ ప్రొఫెసర్ డి. రాధా కిషన్ మాట్లాడుతూ జీవిత నైపుణ్యాల శిక్షణ యొక్క ప్రాముఖ్యతని తెలియచేసారు డిడబ్ల్యుఓ హైమవతి మాట్లాడుతూ, "ఈ రకమైన నైపుణ్య పెంపుదల కార్యక్రమాలు సమాజ స్థాయి సమూహాలకు తీసుకువెళ్లాలని సూచించారు, అందుకు సమిష్టి కృషి అవసరమని తెలియచేసారు , ఈ శిక్షణ ప్రయత్నం చాలా అబినందననీయం ఎందుకంటే ఇది పిల్లల సాధికారతకు వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడానికి, వివిధ పిల్లల రక్షణ విభాగాల మధ్య కలయికకు అవకాశాలను సృష్టిస్తోందని ఆమె తెలియచేసారు". అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి మాట్లాడుతూలైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్‌పై టిఒటిని నిర్వహించినందుకు ప్లాన్ ఇండియా సార్థక్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఓ) కే. కరుణ షీలా మాట్లాడుతూ కౌన్సెలింగ్ ప్రక్రియ సమయంలో ఈ శిక్షణ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మరియు పాల్గొనే వారందరూ పూర్తి మూడు రోజుల శిక్షణ హాజరు కావాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ శిక్షణ ను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ శిక్షణ జిల్లాలో సురక్షితమైన మరియు మరింత సహాయకమైన పిల్లల రక్షణ వ్యవస్థను పెంపొందించడానికి దోహదపడుతుంది. ప్లాన్ ఇండియా సంస్థ నుండి, సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ మనాబ్ రే మరియు సీనియర్ ప్రాజెక్ట్ లీడ్ సుధీర్ కుమార్ రాయ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పచ్చిమట్లా రాహుల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుజాత రాజ్, సోషల్ వర్కర్స్ జె. వెంకటేశ్వర్లు, కే. భార్గవి, బి.మంజుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నళిని గోటెటి (సైకాలజిస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ మరియు సేఫ్టీ స్కిల్స్ ట్రైనర్) ఈ శిక్షణను అందించారు.

# డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలకు ముస్తాబు






**వనపర్తి టౌన్ డిసెంబర్ 20 (జనంసాక్షి) :** విద్యా రంగంలో ఎంతో విశిష్టత కలిగిన ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి నుంచి నేటి వరకు వనపర్తి విద్యాపర్తి గా విరాజిల్లుతూ ఈనెల 22న మరో చరిత్ర సృష్టించి మరో మైలురాయి దాటుతుంది, ఈనెల 22న వనపర్తి ప్రభుత్వ రాణీ లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నర్సింగయ్య పల్లి గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ వేడుకలు జరుపుకుంటున్నారు, వనపర్తి కేడిఆర్ నగర్ లో 1974 సంవత్సరంలో ఒక ప్రైవేటు కళాశాలగా ప్రైవేట్ యజమాన్యంతో కొనసాగిన డిగ్రీ కళాశాల అప్పటి విద్యార్థుల పోరాట ఫలితంగా ధర్నాలు రాస్తారోకో లతో రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా 1984లో రూపాంతరం చెందింది, ఆ రోజుల్లో ఏకైక డిగ్రీ కళాశాల గా వనపర్తి ప్రాంతంలో గుర్రాల శాలలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు విద్యారంగంలో విద్యా జ్యోతులు విద్యా కాంతులు వెదజల్లే విధంగా వనపర్తి సంస్థానాధసులు రాజా రామేశ్వరరావు ఇచ్చిన స్థలంలో వనపర్తి పట్టణానికి చెందిన స్వర్గీయ టైపు కృష్ణయ్య ప్రైవేట్ సిబ్బందితో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు, ఆనాడు ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థుల పోరాట ఫలితంగా అనేక ఉద్యమాల వల్ల 1984 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ డాక్టర్ బాలకృష్ణయ్య కృషి సహకారం వల్ల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తో ఒప్పించి మెప్పించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా ప్రకటించడంలో ఆయన కృషి స్లాగనీయం అభినందనీయం ప్రైవేట్ యాజమాన్యంతో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చడకు అప్పటి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య తో పాటు జయరాములు, టైపు కృష్ణయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఎంతో కృషి చేశారు, ఆనాటి నుంచి నేటి వరకు వనపర్తి విద్యాపర్తిగా పేరుపొంది రాను రాను అప్పటి మాది శాసనసభ్యులు ప్రస్తుత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హయాంలో వనపర్తి నియోజకవర్గం లో వివిధ ప్రభుత్వ కళాశాలలతో పాటు ఆర్టికల్చర్ అగ్రికల్చర్, మంజూరు చేయించారు, ఆ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇంజనీరింగ్ ,కళాశాల మెడికల్ కళాశాల తో పాటు వ్యవసాయ కళాశాల వంటి కళాశాలల కోసం ఆయన కూడా ఎంతో కృషి చేశారు, అందుకే వనపర్తి అంటేనే విద్యాపర్తి గా పేరు పొందింది, ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2001 సంవత్సరం వరకు ప్రైవేటు కళాశాలగా ప్రైవేటు భవనంలో కొనసాగినప్పటికీ 2001 నుంచి వనపర్తి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నర్సింగయ్య పల్లి గ్రామంలో అప్పటి మాజీమంత్రి జి ,చిన్నారెడ్డి పట్టుదలతో సొంత భవనం నిర్మించారు, ప్రస్తుతం ప్రభుత్వ రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సింగయ్య పల్లి గ్రామంలో కొనసాగుతుంది, ఒకనాటి గుర్రాల శాలలో ఉదయం బాలికలు, మధ్యాహ్నం సెక్షన్ లో బాలురు విద్యను అభ్యసిస్తూ ఇబ్బందులు గురవుతున్న సందర్భంగా నిర్మాణం చేపట్టి అప్పటినుంచి పురుషులకు ప్రత్యేకంగా నరసింగాయపల్లి గ్రామంలో సొంత భవనం నిర్మించి డిగ్రీ కళాశాలను అందుబాటులోకి తెచ్చారు, మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం కేటీఆర్ నగర్ లో అప్పటి ప్రైవేట్ గుర్రాల శాల కళాశాలలో కొనసాగుతుంది,

**స్వర్ణోత్సవాలకు తరలి రండి : పూర్వపు విద్యార్థి మల్యాల బాలస్వామి**



వనపర్తి ప్రభుత్వ రాణీ లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22న నిర్వహించే స్వర్ణోత్సవాలకు 1974 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని ఆనాటి పూర్వపు విద్యార్థి జర్నలిస్టు మల్యాల బాలస్వామి పిలుపునిచ్చారు, వనపర్తి పట్టణ సమీపంలోని నర్సింగ్ గాయపల్లి గ్రామంలో గల డిగ్రీ కళాశాలలో ఈ ఉత్సవాలు జరుగుతాయని కళాశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఎన్నో ఏళ్ల తర్వాత మిత్రులను కలుసుకోబోతున్న ఈ తరణం కోసం వేయికళ్లతో ఎదురు చూద్దామని ప్రతి ఒక్కరికి సమాచారం అందించి స్వర్ణోత్సవాలలో చేయి చేయి కలిపి తోడ్పాటు అందించి స్వర్ణోత్సవాలను విజయవంతం చేద్దామని అన్నారు,

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ షాకు కేంద్రమంత్రి

**చౌడపూర్, డిసెంబర్20( జనం సాక్షి) :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్రహెూంమంత్రి అమిత్ షా వేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని పరిగి అశోక్ చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, ప్రభు చౌడపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డిమాండ్ చేశారు. అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కు, ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని వారు మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ను,ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించకూడదని మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావజాలం అమిత్ కు నేర్పుతోందన్నారు. దళితులను ఈసడించడమే పనిగా పెట్టుకున్న సంఘ్ పరివార్ దళితులకే కాదు, సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రదాత డా. బిఆర్.అంబేద్కర్ ను అవమానించడం చాలా సులువైన వ్యవహారంగా మారిందన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో "అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్" అనడం ఫ్యాషన్ అయిపోయింది. ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలిస్తే ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి కలిగేది" అని అన్నారన్నారు. అమిత్ షా అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్.కు త్రివర్ణ పతాకం మీద.అశోకచక్రం మీద విశ్వాసం లేదని నిరూపించాయన్నారు. సంఘ్ పరివార్ అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించి రూపొందించిన భారత



రాజ్యాంగం మీద ఇసుమంత గౌరవం కూడా లేదని అనేకసార్లు రుజువైందన్నారు. ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం మీద 50 ఏళ్లపాటు త్రివర్ణ పతాకం ఎగురవేయడానికి నిరాకరించిందని, గాంధీ హత్య తరవాత అప్పుడు కేంద్ర హెూం మంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ ఆర్.ఎస్.ఎస్. ను నిషేధించారని గుర్తుచేశారు. తర్వాత అనేక వాగ్దానాలు చేస్తేనే గాని ఆర్.ఎస్.ఎస్. మీద నిషేధం తొలగలేదన్నారు. భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ఆర్.ఎస్.ఎస్. హామీ ఇవ్వవలసి వచ్చిందన్నారు. ఆ ఆర్ ఎస్ ఎస్ నుంచి వచ్చిన అమిత్ షా నోటికొచ్చినట్టు అంబేద్కర్ అని అయిదుసార్లు అని ప్రతిపక్షాల మీద విరుచుకుపడ్డారని,అమిత్ షా ప్రతిపక్షాలను దుయ్యబట్టడానికే ఈ మాట ప్రస్తావించి ఉండవచ్చు. కానీ ఈ క్రమంలో అంబేద్కర్ నూ తీవ్రంగా అవమానించారన్నారు.

## కేటీఆర్‌ను నిందితునిగా చూపాలని కుట్ర

### బిఆర్ఎస్ యూత్ నాయకులు మహమ్మద్ సర్వర్ అలీ



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** కేటీఆర్ ను నిందితునిగా చూపాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ యూత్ సంగారెడ్డి టౌన్ నాయకులు మహమ్మద్ సర్వర్ అలీ అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ.. ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్ పైకేసు నమోదు చేశారన్నారు. ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీ లో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

## విద్య అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోండి

### చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**మిడ్జిల్ డిసెంబర్ 20 (జనం సాక్షి) :** చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతి విద్యార్థులకు జరిగే అవగాహన సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. విద్య అవగాహన సదస్సు కు వక్తలుగా, ముఖ్య అతిథులుగా మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్, సినీ యాక్టర్, ప్రొడ్యూసర్, రచయిత ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్య వైద్య శాఖల అధికారులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

## పిహెచ్‌సీలో తనిఖీ



**బోంరాస్ పేట,డిసెంబర్ 20 ( జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన నిధుల ద్వారా మరమ్మత్తు పనులు ఎంతవరకు పూర్తి చేశారని ఆరా తీశారు. ప్రొజిడింగ్ ఆర్డర్ ప్రకారం మరమ్మత్తు పనులు పూర్తి చేశారా లేదా అని తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ లో వాటర్ లీకేజీ మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని డిఈ సుదర్శన్ రావు,ఏఈ రవికుమార్,సురేందర్ రెడ్డి లను ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా యువజన నాయకుడు శంకర్ జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, డిసెంబర్20 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకుడు కలికోట శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు కాలనీ వాసులు కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన బస్వతరక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద పేదలకు భోజనం పంపిణి చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు .ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ యూత్ ప్రెసిడెంట్ సుల్తాన్, కలికోట మహేష్, బాలరాజు, జిబెన్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.